గణిత శాస్త్ర పితామహుడు... శ్రీనివాస రామానుజన్

విశాలాంధ్ర - కొయ్యూరు : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అంటూ పలువురు వక్తలు ఆయనను కొనియాడుతూ స్మరించు కున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు -2 లో ప్రధానోపాధ్యాయులు దట్టిం బాల మురళీకృష్ణ, హెచ్ డబ్ల్యూఓ దుమంతి వేణు గోపాల్, పలువురు పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దట్టిం బాలమురళీకృష్ణ మాట్లాడుతూ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి శ్రీనివాస రామానుజన్ యొక్క జీవిత చరిత్రను తెలుసు కుని, ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీని వాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాలవిద్యార్థులు పాల్గొన్నారు.

వాలంటీర్లు చేసే రిలే నిరాహార దీక్షలకు సిఐటియు సంపూర్ణ మద్దతు

సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర - అనంతగిరి : ఆదివారం అనంతగిరి గిరిజన సంఘం కార్యా లయంలో పీ మంజుల అధ్యక్షతన సిఐటియు మండల కమిటీ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు పూర్తి అయిందని ఇప్పటికే వేసి చూశామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం వయిస్తుందని తెలిపారు. ఇక పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 10 వేల రూపాయలు గౌరవ వేతనం పెంచుతామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఇప్పుడు కూటమి నాయకులు వాలంటీర్లపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. వాలంటీర్లు ఈ నెల 26-27-28న మండల కేంద్రంలో తల పెట్టిన రిలే నిరాహార దీక్షలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య సాగరా సుమిత్ర చిలకమ్మ వాలంటీర్లు స్వాబి అప్పలరాజు పొట్టంగి సన్యాసిరావు సాగరా చిన్నరావు రైల్వే యూనియన్ నాయకులు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న జన్మదినం వైకాపా శ్రేణులకు పర్వదినం

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటీసీ బాలయ్య

విశాలాంధ్ర - చింతపల్లి : వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి (జగనన్న) జన్మదినం వైకాపా శ్రేణులకు పర్వదినమని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని స్థానిక ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన జగనన్న జన్మదినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ గ్రామ వాలంటీర్ల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కట్ చేసిన కేక్ ను ఒకరికొకరు తినిపించుకుని సంతోషంగా గడిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న జన్మదినం వైకాపా శ్రేణులకు పర్వదినం అన్నారు. రాష్ట్రమంతా ఎన్డీఏ కూటమి గాలివీచినప్పటికీ మన్య ప్రాంతంలో గిరిజనమంతా వైకాపా వెంట నిలిచారన్నారు. మంచి చేసిన మహానేత మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లు చేసిన మంచిని మన్యప్రాంత వాసులు ఎవరు మరచిపోలేరన్నారు. జగనన్న ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది

విశాలాంధ్ర - చింతపల్లి : పార్టీ పట్ల అంకిత భవంతో పనిచేసే వారిని పార్టీ ఎల్లప్పుడు గుర్తుంచుకుంటుందని తగిన సమయంలో తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. వైకాపా అల్లూరి జిల్లాకు సంబంధించి వైకాపా అధిష్టానం వివిధ విభాగాలకు అధ్యక్షులను ప్రకటించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో చింతపల్లి మండలానికి కల్చరల్ విభాగం అధ్యక్షునిగా లంబసింగి మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్, ఎస్సీ సెల్ విభాగానికి సంబంధించి స్థానిక ఎస్సీ కాలనీ యువ నాయకుడు చిందాడ అప్పారావులను నియమించిన విషయం విధితమే. ఈ క్రమంలో ఎంపీపీ అనూష దేవి జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలతల ఆధ్వర్యంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, వివిధ పంచాయతీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, మండలంలోని ఆ పార్టీకి సంబంధించిన నాయకులు, మాజీ వాలంటీర్ల సమక్షంలో రఘునాథ్, అప్పారావులను దుస్సాలు వాళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపాలో అంకితభావమే అర్హతగా పదవులు వరిస్తాయనడానికి రఘునాథ్, అప్పారావు లను కల్చరల్, ఎస్సీ సెల్ విభాగం అల్లూరి జిల్లా అధ్యక్షులుగా నియమించడమే ఉదాహరణ అన్నారు. రఘునాథ్ పార్టీ సీనియర్ గా, మాజీ సర్పంచ్ గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మాజీ గ్రామ వాలంటీర్లు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి

విశాలాంధ్ర - చింతూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రామానుజన్ జయంతి కార్యక్రమం గణిత శాస్త్ర విభాగాధిపతి కె.శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ విచ్చేసి విద్యార్థినీ, విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రామానుజన్ పిన్న వయస్సులోనే ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీలో సభ్యుడిగా సేవలు అందించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని, రామానుజన్ 33 సంవత్సరాల జీవితంలో గణిత శాస్త్రంలో అనేక ఆసక్తి కరమైన అంశాలను ఆవిష్కరించరాన్నారు. గణిత శాస్త్ర విభాగాధిపతి కె.శ్రీలక్ష్మి మాట్లాడుతూ రామానుజన్ కనుగొన్న వాటిలో ము ఖ్యంగా మాక్ తీటా ఫంక్షన్స్, అనలిటికల్ జామెంట్రీ, పార్టీ సియాన్ ఆఫ్ నంబర్స్, త్రికోణమితి ఆయిలర్ ఫార్ములా, మ్యాజిక్ స్క్వేర్, ఆధారంగా వచ్చిన 'స్ట్రింగ్ థియరీ'అనేది కేన్సర్ వ్యాధి పరిశోధనలో ఉప యోగ పడుతుందన్నారు. రామానుజన్ సేవలు చిరస్మరణీయమనీ తెలిపారు. రామానుజన్ అతిచిన్న వయ స్సులో లండన్ యూనివర్సిటీలో పి.హెచ్.డి.అవార్డు పోందిన మహనీయుడనీ ఆయన కీర్తీ ప్రశంసనీయ మైనదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, జి.వెంకటరావు, ఆర్.సిహెచ్. నాగేశ్వరావు, యస్.అప్ప నమ్మ, బి.శ్రీనివాసరావు, కె.శైలజ, డాక్టర్.వై.పద్మ, జి.హరతి, కె.శ్రీదేవి, కె.శకుంతల, జి.సాయి కుమార్, యన్.రమేష్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధికి తరలి వెళ్లిన భవాని భక్తులు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వ డ్డిగూడెం, విఆర్ పురం, రాజుపేట కాలనీ, రేఖ పల్లి సీతంపేట తదితర గ్రామాలలో శ్రీ కనకదుర్గ మాత భవాని దీక్షలు చేపట్టిన భవానీ భక్తులు అమ్మవారి మాలలను ధరించి దుర్గామాత పీఠం ఏర్పాటు చేసుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి, విజయవాడలోశ్రీ కనకదుర్గమాత సన్నిధిలో నిర్వహించే చండీయాగంలో పాల్గొని ముడుపులు చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునేందుకు ఆదివారం వి ఆర్ పురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గమాత ఆలయంలో అమ్మవారి ఇరుముడులు భవాని భక్తులు ధరించి, భవానిమాత నామస్మరణలతో ఆనందోత్సాహాల తో భక్తజనులు దుర్గామాత సన్నిధికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తజనులు పాల్గొన్నారు.

114 లీటర్ల నాటుసారా స్వాధీనం .... నలుగురు అరెస్ట్

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రజల ఆరోగ్యాలకు, ప్రాణాలకు హాని కలిగించే నాటు సారా తయారీ, విక్రయాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.కూర్మరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చింతపల్లి, కొయ్యూరు సరిహద్దు గ్రామాలలో నాటుసారా తయారుచేసి విక్రయానికి సిద్ధం చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. విజయవాడ టాస్క్ ఫోర్స్ అనకాపల్లి ఏసీ ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలిసి చింతపల్లి, కొయ్యూరు సరిహద్దు గ్రామాలైన లంబసింగి, పరదేశి పాకలు, కొత్త బంగారంపేట గ్రామాలలో శుక్ర, శనివారాలలో ముమ్మరంగా దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులలో 114 లీటర్ల నాటు సారాతో నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారన్నారు. నూట పద్నాలుగు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపించామన్నారు. గిరిజన గ్రామాల్లో నాటుసారా తయారీ విక్రయాలు చేపడితే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు నాటుసారా తయారీ, విక్రయాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా నాటుసారా తయారు చేస్తున్న, విక్రయిస్తున్నా, ప్రజలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. గిరి గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు తమతో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

2029లో మళ్లీ జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం తథ్యం

జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ 'రీముల గంగాధర్'

విశాలాంధ్ర - కొయ్యూరు : వచ్చే సాధారణ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా యంగ్ డైనమిక్ లీడర్, సంక్షేమ పాలన సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించుకునే వాతావరణం అప్పుడే మొదలయిందని జిల్లా ఎడ్యుకేట్ నెంబర్ రీముల గంగాధర్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో గంగాధర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీ పదంలో ఉన్న ప్రతి ఒక్కరు జగనన్న పుట్టినరోజు సందర్భంగా వినూత్న రీతిలో అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అందరూ చేసిన ఆ కార్యక్రమాలే జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు నిదర్శనంగా నిలబడతాయని అన్నారు. ఎన్నికల్లోగెలుపు ఓటమి అనేది సహజమే అని పేర్కొన్నారు. గెలుపు ఓటమి అనేది ఎవరికీ శాశ్వతం కాదని కావున తిరిగి తామే అధికారం చేపట్టడం కోసం వైసీపీ పార్టీ బలోపేతం చేసుకునే దిశగా పయనిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే తాను అనేక సందర్భాల్లో చెప్పినట్లు గత ప్రభుత్వము హాయములో ప్రజా పరిపాలనలో పొరపాట్లు సరి చేసుకుని అప్పట్లో ఏ విధంగా ప్రజలకు సంక్షేమ పాలన అందించామె అంతకుమించి మరింతగా సంక్షేమ పాలన అందించాలనే ఉద్దేశంతో తిరిగి తాము అధికారం చేపట్టే దిశగా ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి విషయంలో ఎవరు ఎలాంటి విమర్శనాస్త్రాలు విసిరిన పట్టించుకునే పని కూడా లేదని అన్నారు. కావున ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ పదవుల్లో ఉన్నటువంటి వారు అదేవిధంగా వివిధ శాఖల్లో పని చేసిన డైరెక్టర్లు చైర్మన్ ప్రతి ఒక్కరు కూడా ధైర్యంగా నిలబడితే విజయానికి తొలిమెట్టు అవుతుందని ఆయన అన్నారు ఇదే విధంగా అల్లూరి జిల్లాలో ఉన్న పార్టీ సభ్యులకు ప్రతి ఒక్కరూకి ధైర్యం నింపుతున్నట్లు అల్లూరి జిల్లా ఎడ్యుకేట్ నెంబర్ రీముల గంగాధర్ తెలిపారు.

కర్రివలస కారిగడ్డపై మినీ వంతెన నిర్మించాలి

రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - పాచిపెంట : పాచిపెంట మండలంలో గల సాలూరు పాచిపెంట భేటీ రహదారి నుండి కారివలస గ్రామానికి వెళ్లే దారిలో గల వంతెన ఇటీవల కూల్ పోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కర్రివలస గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డంతా బూరదమై కావడంతో స్కూలు బస్సులు కూడా గ్రామంలోకి రాకపోవడంతో పిల్లలను పాఠశాలకు పంపించేందుకు కూడా అవస్థలు పడుతున్నామని అన్నారు. వాహన రాకపోకలతో పాటు కనీసం పాదచారులు కూడా నడవడానికి వీలు లేకుండా ఉందని అంటున్నారు. అధికారులు నాయకులు స్పందించి కారవలస సమీపంలో గల వారి గడ్డపై వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు వంతెన కూలిపోయిన విషయం పలు పత్రికలలో ప్రచురితమైన నిర్మాణ దిశగా అధికారులు కనీస చర్యలు తీసుకోక పోవ దంతో కర్రివలస గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

గర్భిణీల, వసతిగృహాల విద్యార్థుల రక్తహీనతపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - సీతానగరం : జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాలు, సూచనలు మేరకు గర్భిణీల్లో, వసతి గృహాల విద్యార్థులలో రక్తహీనత తలెత్తకుండా తగుచర్యలు తీసుకుంటు న్నట్లు సీతానగరం, పెదంకలాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు ఉషారాణి ,పావని, రాధాకాంత్ లు తెలిపారు. దీనిపై గ్రామస్థాయిలో ఉండే ఆరోగ్య సిబ్బందిని, సచివాలయ ఆరోగ్య సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పిలను, ఆశా కార్యకర్తలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నా మన్నారు. గర్భిణీస్త్రీలలో కనీసం 11శాతంకు తగ్గకుండా హెచ్ బి ఉండేలా వారిని కూడా అవగాహన కల్పిస్తున్నామన్నారు. గర్భిణీలో రక్తహీనత ఉంటే గుర్తించి వారిని వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ఐసిడిఎస్, ఆశావర్కర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడంతోపాటు వారిలోరక్తహీనత లేకుండా ఆకుకూరలు, పోషక పదార్థాలు ఉండే ఆహార పదార్థాలు తీసుకునేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. గర్భిణీలకు ఆసుపత్రులలో కూడా ఎప్పటికప్పుడు తనిఖీలను చేస్తూ వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. గర్భిణీలలో సాధారణ డెలివరీ జరిగేలా కూడా వారిని జాగ్రత్తగా చూసుకోవడం జరుగుతుందన్నారు హైరిస్క్ గర్భిణీ స్త్రీలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి వారిని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఇదిలా ఉండగా వసతి గృహాలోని విద్యార్థినులకు కూడా ఎప్పటి కప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి,అనీమియా సమస్య లేకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పాఠశాలలో కూడా స్కూల్ హెల్త్ రికార్డులను నిర్వహించడంతోపాటు వాటిని పర్యవేక్షణ గర్భిణీస్త్రీలఆరోగ్యం, విద్యార్థుల ఆరోగ్యంపై జిల్లా అధికారుల ఆదేశాలమేరకు తగుచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అయినప్పటికీ ఉన్నట్లయితే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రక్తహీనత ఉండే వారిలో ప్రతీనెలా రక్తశాతం పెరుగుదల కనిపించాలని, లేకుంటే స్త్రీలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరిక మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాలు సూచనల మేరకు గ్రామాల్లో గర్భిణీలపై రక్తహీనత ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని వారు తెలిపారు.

జిల్లా వైద్యశాఖ అధికారిగా భాస్కరరావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లా వైద్యశాఖ అధికారిగా డాక్టర్ ఎస్.భాస్కరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఇప్పటివరకు విజయనగరంలో వైద్యశాఖ అధికారిగా విధులు నిర్వ హించారు. ఇప్పటివరకు ఇన్చార్జ్ అధికారిగా విధులు నిర్వహించిన విజయ పార్వతి సీతంపేట ఐటీడీఏకు వెళ్ళనున్నారు. భాస్కరరావు గతంలో పార్వతీపురం ఐటీడీఏ డిప్యూటీ డీఎంఅండ్‌ఆహెచ్‌ఐగా విధులు నిర్వహించారు.

కమిషనర్ పేరుతో ఫేక్ కాల్స్ నమ్మ వద్దు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మున్సిపల్ కమిషనర్ పేరుతో కొందరు వ్యక్తులు ఫోన్లు చేసి, చలానాలు వెంటనే ఆన్లైన్ లో చెల్లించాలని ఒత్తిళ్లు చేస్తున్నట్లు సమాచారం అయితేమున్సిపల్ అధికారులు ఈ కార్యచరణ చేయుట లేదనిప్రజలు ఫేక్ కాల్స్ నమ్మొద్దని మున్సిపల్ యంత్రాంగం తెలిపింది. 6281796199 నెంబర్ తో కాల్స్ వస్తే ఎవరు కూడా రెస్పాండ్ అవ్వవద్దని మున్సిపల్ ఆఫీస్ నుంచి ఏ అధికారి కూడా మీకు కాల్ చేసి ఇంటి పన్ను, కుళాయి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ఫోన్ పే కానీ ఇతర ఏ ఆన్లైన్ ప్లాట్ఫారల ద్వారా తీసుకోవడం జరగదని ఆఫీసు వద్దనే ఆఫీసు పని దినముల నందు మీరు చెల్లించిన యెడల తదుపరి రసీదును మీకు ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు తెలియజేశారు.

నేడు 104 ఉద్యోగులు విధులు బహిష్కరణ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఈనెల 23వ తేదీ ఒక్కరోజు 104 ఉద్యోగులు విధులకు బహిష్కరి స్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం పరిష్క రించకపోతే జనవరి 5 తేదీ నుంచి సమ్మె చేవడతామని ఇదివరకే సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.గతంలో సమస్యల పరిష్కారం కోరుతూ సామ రస్యంగా నవంబర్ ఒకటో తేదీ నుంచి వైద్య సేవలకు అంతరాయం కలగకుండా నిరసన కార్యక్రమం చేపట్టామని ఇప్పటికైనా ప్రభుత్వం దిగి రాకపోతే సమ్మె తప్పదని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు ఆనందరావు, దుర్గాప్రసాద్, హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రం లోని శ్రీవేణుగోపాల స్వామి, శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్స వాలు ఘనంగా చేస్తున్నారు. శ్రీమ హావిష్ణువుకు ఎంతో ఇష్టమైన ధనుర్మాసంలో భక్తులు గోవిందమాలధరించి జైశ్రీమన్నారాయణ, జైగోవిందా, ఓంనమో శ్రీవేంకటేశ్వర స్వామి అంటూ పూజలు చేస్తున్నారు. వేకువజామున పూజలు ప్రారంభించి దేవున్ని పల్లకిలో ప్రతిరోజు ఆలయం చుట్టూ ఊరేగింపు చేస్తున్నట్లు అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. ఈ నెల 16 నుండి జనవరి 13 వరకు ప్రతీరోజు ప్రత్యేక పూజలు, తిరుప్పావై పఠనం, గోదాదేవీ కళ్యాణం, నగర సంకీర్తన, కీర్తనలు, భజనలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతి దంపతులు, గోవింద మాల ధరించిన భక్తులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ఇదిలా ఉండగా లచ్చయ్యపేటలోని ఎన్సిఎస్ చక్కెర కర్మాగార ఆవరణలోని ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా ధనుర్మాస పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

సహిత విద్య విభాగంలో ఓరియంటేషన్ కార్యక్రమం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా సహిత విద్య విభాగంలో ఓరియంటేషన్ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులకు శనివారం ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. తిరుపతి నాయుడు, వైద్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టీ. జగన్మోహన్ రావు పాల్గొన్నారు. స్టేట్ అబ్జర్వర్ అమ్మి నాయుడు, జిల్లా కోఆర్డినేటర్ భానుమూర్తి, డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్ గా రాయిడి శంకర్రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సమాజంలో దివ్యాంగుల పిల్లల యొక్క ఏ విధంగా అత్యున్నతమైనటు వంటి స్థానాలకు తీసుకువెళ్లాలి దివ్యాంగు పిల్లలకు పాఠశాలలో వివిధ స్థాయిలో ఏ విధమైనటువంటి విద్యా సౌకర్యాలు ఉన్నాయి అదేవిధంగా ఉపాధ్యాయులు ఏ విధంగా వారిని ట్రీట్ చేయాలి మొదలగు విషయాలు మండల విద్యాశాఖ అధికారులకు తెలియచేశారు. దీనిలో భాగంగా 10వ తరగతి చదువుతున్న దివ్యాంగులు పిల్లలకు పబ్లిక్ పరీక్షల్లో ఏ విధమైనటువంటి రాయితీలు, మినహాయింపులు సదుపాయాలు ఉన్నాయనేది కూడా మొదలగు విషయాలు తెలియచేశారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్సీఈఆర్టీ వారి చేత తయారు చేసిన ప్రశస్త యాప్ కోసం కూడా ఇందులో వారికి తెలియజేయడం జరిగింది. అలాగే డిఈఓ డా. ఎన్ తిరుపతి నాయుడు మాట్లాడుతూ ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ జిల్లాలో ఇంకా బాగా జరగాలని ఏ పిల్లవాడు డ్రాప్ ఔట్ లేకుండా పాఠశాలలో నమోదు చేయాలని ప్రతి పిల్లవాడికి ప్రభుత్వం నుంచి వచ్చే నదుపాయాలన్నీ అందించే విధంగా మండల విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు, పిల్లలు యొక్క ఆరోగ్యం కోసం పాఠశాలల్లో ఏ కార్యక్రమాలు జరుగుతున్నాయో వివరించారు. విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు సమిష్టి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ లో ముందస్తుగా ఆరోగ్య సమస్యలు గుర్తించడం జరుగుతుందన్నారు. స్టేట్ అబ్జర్వర్ ఈ. అమ్మినాయుడు మొత్తం కార్యక్రమం మీద మన యొక్క స్పందన తెలియజేస్తూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాహిత్య విద్యా విభాగంలో రాష్ట్రపతి అవార్డు కూడా పొందడం జరిగిందని ఇంకా మరిన్ని కార్యక్రమాలు జరిపించాలని మనల్ విద్యాశాఖ అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు, డిఇఐసి సిబ్బంది ఉదయ్ కుమార్, స్రవంతి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రవాణాశాఖ చేస్తున్న కార్యక్రమాలపై మంత్రికి నివేదిక

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డికి పార్వతీపురం మండలం జిల్లా ఆర్టీవో అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. జిల్లాలో ఆర్టీవో శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై పూర్తి నివేదికను అందజేశారు. జిల్లాలోని నరసపురం గ్రామం వద్ద నిర్మించనున్న డ్రైవింగ్ ట్రాక్‌కు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. సీతానగరం మండలంలో ప్రైవేటుగా నిర్మిస్తున్న ఫిట్నెస్ కేంద్రంపై కూడా మంత్రి ఆరా తీశారు. జిల్లాలో రవాణా సదుపాయాలపై, ఆర్టీవో శాఖపై మంత్రి సమీక్ష చేశారు. ఆర్టీవో కార్యాలయం ఆవరణలో మంత్రితో పాటు పార్వతీపురం, కురుపాం ఎమ్మెల్యేలు బోనెల విజయ్ చంద్ర, జగదీశ్వరిలు మొక్కలను కూడా నాటారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం, పాలకొండ ఆర్టీవోలు దుర్గాప్రసాద్ రెడ్డి, జాన్ పాల్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మోపిదేవి శశికుమార్, టి.వేణుగోపాల్, ఏఎంవిఐలు వరప్రసాద్, సత్యనారాయణ, కాశీరాం, నవీన్ కుమార్‌తో పాటు కార్యాలయ పరిపాలన అధికారి సీతారాం, కార్యాలయ సిబ్బంది, కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండగకు ముస్తాబైన చర్చలు

విశాలాంధ్ర - పార్వతీపురం/సీతానగరం : క్రిస్మస్ పండగ మంగళ, బుధవారాలు జరగనున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పండుగ వాతావరణం నెలకుంది. విద్యుత్ కాంతులతో చర్చిలను ముస్తాబు చేశారు. చర్చిలవద్ద విద్యుత్ దీపాలతో అలంకరణ, క్రిస్మస్ ట్రీలు ఏర్పాటు అందరిని ఆకట్టుకుంటున్నాయి. పార్వతీపురంలో 23 అడుగుల విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన క్రీస్మస్ ట్రీ అందరిని ఆకట్టుకుంది. క్రిస్మస్ వేడుకలు కూడా చాలా చోట్ల జరుగుతున్నాయి. ఆదివారం నాడు చర్చిలు ప్రార్థనలతో కిటకిటలాడాయి.

300 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర - సీతంపేట : మండలం చిన్నబగ్గ పంచాయతీ చిన్న గోరపాడు గ్రామ సమీప కొండల్లో నాటు సారా కోసం తయారు చేస్తున్న 300 లీటర్ల బెల్లం ఊటలను సిద్ధం చేస్తున్నారని సమాచారంతో సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనరావు తమ పోలీసు బృందంతో వెళ్లి బెల్లం ఊటలు ద్వాంసం చేసినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎవరైనా నాటుసార తయారు చేసిన అమ్మకాలు జరిపిన క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

శ్రీనివాసరావు మాస్టారు ప్రోత్సాహం మరువలేనిది

విశాలాంధ్ర - సీతానగరం : తనకు 9వ తరగతి నుండి బీటెక్ చదువు పూర్తయ్యే వరకు ఫిజిక్స్ సైన్స్ టీచర్ గుంట్రెడ్డి శ్రీనివాసరావు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని విద్యార్థి చొక్కాపు భాస్కరరావు తెలిపారు. మండలంలోని కృష్ణరాయపురం గ్రామంలో స్వామినాయుడు, సూర్య దమ్మలకు జన్మించిన భాస్కరరావు పేదరికంను గమనించిన శ్రీనుమాస్టారు(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాదెలవలస సైన్స్ టీచర్) ఆ విద్యార్థిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దేందుకు నడుముకట్టారు. శ్రీనివాసరావు మాస్టర్ తో పాటు అమెరికాలో ఉంటున్న ఎన్ ఆర్ ఐ అయిన అతని బావ పోలసాయికృష్ణలు చదువులో సలహాలు ఇవ్వడమే గాక ఆర్థికంగా చేయూత ఇవ్వడంతో విద్యార్థి రాజా జీఎంఆర్ కళాశాలలో బీటెక్ చదువు పూర్తి చేసానన్నారు. ఇంటర్మీడియట్లో తన ఆరోగ్యం బాగు లేనప్పుడు కూడా వారు చేసిన సహాయం మరువలేనిది అన్నారు. బి టెక్ చివరి సంవత్సరం చదువుతున్నానని,కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు జరగగా ఇన్ఫోసిస్ లో సెలెక్ట్ అయ్యానని తెలిపారు. మరికొన్ని సాఫ్ట్వేర్ కంపెనీల ఇంటర్వ్యూలకు కూడా హాజరైనట్లు తెలిపారు. తనకు శ్రీనివాసరావు మాస్టారు, సాయికృష్ణ అన్ని రకాలుగా చేయూతనిచ్చారని ఆయన తెలిపారు. భాస్కర రావు తల్లిదండ్రులు కూడా శ్రీనివాసరావు మాస్టారుని, అమెరికాలో ఉంటున్న పోల సాయికృష్ణల సహాయమును మరువలేనిదన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన పోర్తిమ

గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు రాంబాబు కుటుంబంలో విషాదం

విశాలాంధ్ర - చింతపల్లి : గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు మజ్జి రాంబాబు కోడలు పోర్తిమ అనారోగ్యంతో మృతి చెందినట్లు గిరిజన సంఘం మండల నాయకుడు సాగిన చిరంజీవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరి జిల్లా దుంబ్రిగూడ మండలం గుంటకన్నెల గ్రామానికి చెందిన పోర్తిమ చింతపల్లి పంచాయతీ. బాలాజీ పేట కొత్త వీధి గ్రామానికి చెందిన గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు మజ్జి రాంబాబుకు కోడలు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తల్లిదండ్రుల స్వగ్రామమైన దుంబ్రిగూడ మండలం గుంటగన్నెల పంచాయతీ గుంటకన్నెల గ్రామానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తుది శ్వాస విడిచిందని, ఆమె అంత్యక్రియలు స్వగ్రామమైన గుంట గన్నెల గ్రామంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించ నున్నట్లు, అంత్యక్రియల కార్యక్రమానికి అభిమానులు, బంధుమిత్రులు అందరూ హాజరుకావాలని కుటుంబ సభ్యులు కోరినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అంతర్ రాష్ట్ర రహదారిపై ప్రయాణం నరకం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : అంతర్ రాష్ట్ర రహదారిపై ప్రయాణం నరకంగా మారింది.ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల దాటినప్పటికీ రోడ్ల మరమ్మతులపై చర్యలు నత్త నడకలా సాగుతున్నాయి. సంక్రాంతి నాటికి రోడ్ల మరమ్మతులు పూర్తి చేస్తామన్న ప్రభుత్వ పెద్దల ఆర్భాట హామీలు అమలుకు నోచుకోవడం లేదు, దీంతో పార్వతీపురం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలోను రోడ్ల దుస్థితి మరి అధ్వానంగా మారింది కనీసం మరమ్మతులు చేసేందుకు కూడా ఆర్ అండ్ బి శాఖ సిద్ధపడక పోవటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు, సంచాన ఉమామహేశ్వరరావు, బంకురు సూరిబాబు, బివి రమణ, పి.రాజశేఖర్, వి.ఇందిర, ఆర్ శ్రీదేవిలి తదితరులు మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా పార్వతిపురంగ్రేడ్ వన్ మున్సిపాలిటీ దుస్థితి ఉన్నదని విమర్శించారు రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుతున్నప్పటికీ క్రింది స్థాయిలో ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల నాయకులు విమర్శించారు ఇప్పటికే అనేక రోడ్డు ప్రమాదాలకు గురై ప్రజలు మరణి స్తున్నప్పటికీ అధికార యంత్రాంగం స్పందించకపోవడం పట్ల విచారణ వ్యక్తం చేశారు ఇప్పటికైనాఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా పార్వతీపురం పట్టణంలోని రోడ్లకు తక్షణమే మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

ముఠాదారి వీధిపై ప్రజా ప్రతినిధులు, అధికారుల చిన్న చూపు

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రజా ప్రతినిధులు, అధికారుల చిన్నచూపుతో మండల కేంద్రంలోని ముఠాదారి వీధిలో గడచిన కొన్ని మాసాలుగా వీధి లైట్లు లేక చిమ్మ చీకట్లో మగ్గుతుంది. ఒకప్పుడు ముఠాదార్లు, ఉద్దండులైన రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రముఖ పత్రికలకు సంబంధించి పాత్రికేయులు ఉండే ఈ వీధిలో నేడు పరిస్థితులు అందుకు భిన్నంగా తయారయ్యాయి. ఈ క్రమంలో ముఠాదారి వీధిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలంటూ పలు సర్వసభ్య సమావేశాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ అటు ప్రజాప్రతినిధులు గానీ, ఇటు అధికారులు గానీ నేటికీ స్పందించలేదు సరి కదా, కనీసం వీధిలైట్లు వేయడంలోనూ నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఒకప్పుడు దేదీవ్యమానంగా వెలుగొందిన ముఠాదారు వీధి నేడు సాయంత్రం అయితే చాలు వీధిలైట్లు లేక వెలవెలబోతుంది. పూరి గుడిసెలు, పాడుబడ్డ గృహాలు, అర్థంతరంగా నిలిచిపోయిన భవన నిర్మాణం తో పాటు వీధికి సమీపంలోనే సాగులో లేని గరువు (చేను) ఉండడంతో విష సర్పాల సంచారం అధికంగా ఉంది. దీంతో స్థానికులు వీధిలైట్లు లేకపోవడంతో రాత్రిపూట విష సర్పాల బెడదతో బిక్కు బిక్కుమంటూ గడపవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ముఠా దారి వీధిలో వీధిలైట్లు వేయడంతోపాటు, ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన విద్యుత్ స్తంభాల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

విశాలాంధ్ర - వై.రామవరం : పి.ఎర్ర గొండ గురుకుల కళాశాల లో ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ ఆద్వర్యం లో ఆదివారం రామానుజం జయంతి సందర్భంగా మ్యాథ్స్‌డే ను ఘనంగా జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వివిధ గణిత ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

24న సాలూరులో జాబ్ మేళా

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా 10వ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ ఐటిఐ చదువుకొని 18 నుంచి 26 సంవత్సరములు ఉన్నటు వంటి నిరుద్యోగ యువతి యువ కులకు ఈనెల 24వ తేదీన గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, సాలూరు నందు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని చిన్న నైపుణ్య అభివృద్ధి అధికారి సాయి కృష్ణ చైతన్య తెలిపారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు తమ వివరములను నైపుణ్యం వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావాలన్నారు.మరిన్ని వివరములకు 7382559022 నందు సంప్రదించాలన్నారు.

నేడు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఏ లో 23వ తేదీన సోమవారం ఐటీడీఏ సీతంపేటలో నిర్వహించబోయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శోభిక మరియు పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ హాజరుకానున్నట్లు ఐటిడిఏ పివో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గిరిజన ప్రజలు తమ సమ స్యలపై వినతి పత్రాలు సమర్పించు కోవచ్చని పీవో తెలిపారు.

నేడు ఎమ్మెల్యే క్రిస్మస్ విందు ఏర్పాటు

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర నేడు సోమవారం నాడు తన స్వగృహం వద్ద క్రిస్మస్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ అధ్య క్షులు పల్లా శ్రీనివాసు హాజరకా నున్నారని, ఈ క్రిస్మస్ విందులో నియోజక వర్గంలోని నేతలు, అధికారులు, క్రియాశీలక కార్య కర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

ఆంధ్ర కశ్మీర్లో ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరిస్తాం

వారపు సంతలలో రహదారికి ఇరువైపులా దుకాణాలు వేసి ట్రాఫిక్ కు అవరోధం కలిగించకండి.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసులతో సహకరించండి

వాహనదారులకు సూచిస్తున్న సి.ఐ. వినోద్ బాబు

విశాలాంధ్ర - చింతపల్లి : ఆంధ్ర కశ్మీర్‌గా పేరుందిన లంబసింగి, తాజంగి పంచాయతీలతో పాటు సమీప పంచాయతీలలోనూ పర్యాటకం అభివృద్ధి చెందుతున్న క్రమంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీ కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు స్థానిక సీఐ వినోద్ బాబు అన్నారు. పాత్రికేయులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ ఏడాది పొడవునా శీతల వాతావరణానికి ప్రసిద్ధిగాంచిన లంబసింగి ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి త్వరితగతిన జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రియులు ఎక్కడెక్కడ నుంచో ఈ ప్రాంత వాతావరణాన్ని ఆస్వాదించేందుకు తరలి వస్తున్నా రన్నారు. అటువంటి సమయంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించేందుకు తమ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. పర్యాటకులు సైతం ఈ ప్రాంత వాతావరణాన్ని ఆస్వాదించడంతోపాటు ప్రకృతి అందాలను తిలకించాలని అదే క్రమంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ శాఖకు సహకరించాలని కోరారు. మన్యంలో పెరిగిన జనాభా రీత్యా మేజర్ పంచాయతీ అయిన చింతపల్లి లో ట్రాఫిక్ సమస్య ఏర్పడు తుందన్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు వచ్చే వారం నుంచి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానంగా హనుమాన్ కూడలి నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు రహదారిని పరిశీలించామన్నారు. చింతపల్లిలో ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పంచాయతీరాజ్ రహదారికి ఆనుకొని వాటికి అనుసంధానంగా అంతర్గత మార్గాలలో రహదారులు ఉన్నాయన్నారు. వారపు సంత రోజైన బుధవారం ప్రధాన మార్గాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుంటామన్నారు. కేవలం ఆర్టీసీ బస్సులు అంబు లెన్సులు వంటి అత్యవసర వాహనాలు, వ్యాన్ లు, బొలెరో లు, జీపు లు మినహా ఆటోలు, ద్విచక్ర వాహనాలన్నింటిని పూర్తిగా దారి మళ్లిస్తామన్నారు. ప్రధాన మార్గం ద్వారా కాకుండా వాటిని పలు కూడలిల ద్వారా గ్రామంలోకి అనుమతిస్తామన్నారు. ప్రధానంగా వారపు సంత రోజైన బుధవారం రహదారికి ఇబ్బందికరంగా దుకాణాలు వేయకుండా పంచాయతీ, మండల పరిషత్, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని వ్యాపారులకు ప్రత్యేకంగా స్థలాలను కేటాయిస్తామన్నారు. ప్రైవేట్ వాహనాలకు రహదారికి ఇరువైపులా పలు ప్రాంతాల్లో పార్కింగ్ ప్రదేశాలు కేటాయిస్తామన్నారు. పాదచారులు, అత్యవసర వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పోలీసుల గస్తీ నియమిస్తామన్నారు. ఇదే క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని, అత్యధిక శబ్దంతో సైలెన్సర్ లు ఏర్పాటు చేసుకుని వాహనాలు నడిపే వారిని, ద్విచక్ర వాహనంపై ముగ్గురిని ఎక్కించుకొని వేగంగా నడిపే వారిని, శిరస్త్రాణం (హెల్మెట్) లేకపోయిన వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారు. చింతపల్లి పోలీస్ స్టేషన్ లో ఉన్న కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాలు ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి, తదుపరి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజలు, వాహనచోదకులు పోలీసు విధులకు ఆటంకం కలిగించకుండా తమకు సహకరించాలని ఈ సందర్భంగా సిఐ వినోద్ బాబు కోరారు.

ఫిబ్రవరి 9న జరిగే 'రేలా పండూం'ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులో ఆదివారం ఏపీఆర్ కళాశాలలో సమావేశం ఎవియస్ పి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ మరియు సాంస్కృతిక సంఘం, ఆదివాసీ సంక్షేమ పరిషత్ 3898/90, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీసి ఆధ్వర్యంలో నిర్వహించే సాంస్కృతిక సమ్మేళనం రేల పండూం వచ్చే ఏడాది ఫిబ్రవరి 9న నిర్వహిస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడే మురళి పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్, ఆరో షెడ్యూల్లో ఉన్న ఆదిమ తెగలు దాదాపుగా 750 పైగా తెగలు ఉన్నాయని వాటన్నిటినీ రాజ్యాంగంలో 342 ఆర్టికల్ ప్రకారం ఆయా తెగల యొక్క భాషా సాంస్కృతి, సాంప్రదాయాలు ఆచారాలు అలవాట్లు, వారి విజ్ఞానాన్ని పరిగణలోకి తీసుకుని ఆదిమ తెగలు గా గుర్తించడం జరిగిందని. 342 ఆర్టికల్‌లో పొందుపరిచిన వారి లక్షణాలను అస్తిత్వాన్ని కాపాడు కోవడంలో చాలా తెగలు కనుమరుగవుతున్నాయని ఎందుకంటే నేడు ఉన్న ప్రపంచీకరణ ప్రైవేటుకరణ, ఆధునీకరణ, సాంస్కృటైజేషన్ భాగంగా కాపాడు కోవడంలో చాలా ఇబ్బందులు ఉన్నాయని వాటిని కాపాడుకోవాలంటే భాషా సంస్కృతి పరిరక్షణ భాగంగా ఆదిమ తెగలు గలలో సాంస్కృతిక పునర్జీవం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కొమరం భీం, బీర్స ముండా, సమ్మక్క సారక్క కారం తమన్న దొర అబుల్ రెడ్డి, సోయం గంగులు ఘంటం దొర మల్లు దొర తదితర ఆదివాసీ తిరుగుబాటులో భూమి, అడవి, నీళ్ల కోసం తమ యొక్క జాతిని ఏకతాటి మీద తీసుకొచ్చి బ్రిటిష్ వారిపై పోరాటం చేస్తేనే నేడు మనం అనుభవిస్తున్న ప్రతిఫలాలు ఐన పీసా చట్టం, 1/70, చట్టాలు, జీవో నెంబర్ 3 కి,బదులు షెడ్యూల్ ప్రాంతాలలో చదువుకున్న ఆదివాసి యువతీ యువకులకు ఉద్యోగ భద్రత చట్టాన్ని తీసుకురావాలని- చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మన పైన ఉన్నాయని తెలియజేశారు. గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒకే పనికి ఒకే వేతనం ఇవ్వాలని, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్‌టిలకు ఇచ్చే వేతనమైన ఇవ్వాలని సూచించారు.

గురుకుల పాఠశాలలో జరుగుతున్న సమ్మె వలన ముంపు మండలాల్లోనే విద్యార్థులు జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వరదలతో ఇబ్బంది పడి చదువులకు దూరం అయ్యారని, ఇంతలోనే టీచర్లు డిప్యూటేషన్లు తదితర సమస్యల వలన గుణాత్మక విద్యకు దూరమవుతున్నారు కాబట్టి ఈ సమస్యను ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే వారి సమస్యను పరిష్కరించి విద్యార్థులకు మంచి చదువును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, అలానే వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 9న రంపచోడవరంలో జరిగే ఆరు తెగల సంస్కృతిక సమ్మేళనం రేలా పండూంను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. డిసెంబర్ 31 ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి సోడీ రాఘవయ్య, పాయం సాయిరాం, కారం సాయి, తెలంగాణ గణేష్ కారం తేజ, సవలం వంశీ సోడీ ప్రవీణ్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏడవ రోజుకు రిలే దీక్షలు..

విశాలాంధ్ర - వై.రామవరం : మండలం లో గుర్తే దు రోడ్డు నిర్మాణం కోసం ఆదివాసీ చైతన్య వేదిక సంక్షేమ సంఘం తలపెట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారం ఎడవరోజుకు చేరాయి.గుర్తే దు రహదారి పూర్తయితే ఎన్నో గ్రామాల గిరిజనులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆదివాసి సంఘం అధ్యక్షులు వెదుల్ల లచ్చి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుడ్ల త్రిమూర్తులు, పుడిగి లక్ష్మణ రావు,బత్తుల శారదాదేవి,బత్తుల యోగేంద్ర పాల్గొన్నారు.

గడ్డి కాలనీలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పర్యటన

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీ పురం మండల కేంద్రంలో ఆదివరం గడ్డి కాలనీలో స్ట్రీట్ లైట్లు, ఆంధ్ర బ్యాంకు వీధి, మెయిన్ రోడ్ కాలువలు పరిశీ లించిన ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి. చెత్తాచెదారం కాలువల వద్ద వేయొద్దు అని, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. మంచినీటి సౌకర్యాల గురించి ప్రజ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో కొనిస మన్మధరావు పాల్గొన్నారు.